


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
డిసెంబర్ 6, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-

# కౌశిక్‌రెడ్డి అరెస్టు.. హైడ్రామా!

**ఉదయమే కౌశిక్ నివాసానికి హరీశ్.. అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**అనంతరం కౌశిక్ రెడ్డి, 20 మంది కార్యకర్తల అరెస్టు**

**అరెస్టులు అక్రమం: కవిత.. నేడు నెక్లస్ రోడ్డులో నిరసనలు**

**హరీశ్ అరెస్టు నిరసనగా సిద్దిపేటలో రేవంత్ దిష్టిబొమ్మ దహనం**




హైదరాబాద్, డిసెంబరు 5 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని గురువారం బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఆయన అరెస్టుకు ముందు, తర్వాత హైడ్రామా నెలకొంది. కౌశిక్ రెడ్డి అరెస్టును అడ్డుకొనేందుకు కొండాపూర్‌లోని ఆయన నివాసానికి వచ్చిన మాజీ మంత్రి హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలను వచ్చినవారిని వచ్చినట్లుగా పోలీసులు అరెస్టు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు గురవుతోందని.. ఇందుకు సీఎం రేవంత్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి కారణమని ఫిర్యాదు చేసేందుకు బుధవారం కౌశిక్‌రెడ్డి బంజారాహిల్స్ ఠాణాకు చేరుకున్నారు. అదే సమయంలో సీఐ రాఘవేంద్ర తన వాహనంలో బయటకు వెళు తున్నారు. గమనించిన కౌశిక్‌రెడ్డి తన కారుతో సీఐ వాహనాన్ని అడ్డుకున్నాడు. తన ఫిర్యాదు స్వీకరించాలని కోరారు. ముఖ్యమైన పనిమీద బయటకు వెళుతున్నానని స్టేషన్‌లో మిగతా సిబ్బందికి ఫిర్యాదు ఇవ్వాలని సీఐ సమాధానమిచ్చినా కౌశిక్‌రెడ్డి వినిపించుకోలేదు. ఆయనతో వాగ్వావాదానికి దిగారు. దీనిపై సీఐ రాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు బీఎన్ఎస 57,126(2), 127(2), 132, 224, 333, 451(3), 191(2) రెడ్ విత్ 190,3(5) కింద కేసులు నమోదు చేశారు. గురువారం ఉదయం పోలీసులు భారీ బందోబస్తుతో కొండాపూర్‌లోని కౌశిక్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన్ను, మరో 20 మంది బీఆర్ఎస్ కార్యకర్తలను బంజారాహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు... విషయం తెలియడంతో

(మిగతా 2వ పేజీలో)

# ఏడాదైనా ఎన్నికల హామీలను నెరవేర్చని కాంగ్రెస్


న్యూఢిల్లీ, డిసెంబరు 5 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నా ఎన్నికల సందర్భంగా ఆ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏడాది కాలంగా అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. గురువారం ఢిల్లీలో కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, అధికారంలోకి రాగానే వందరోజుల్లో ఆరు హామీలను నెరవేరుస్తామని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ రాష్ట్ర ప్రజలకు లేఖ రాశారని గుర్తు చేశారు. వంద, రెండొందల రోజులు ఎప్పుడో గడిచిపోయాయని మరో రెండు రోజుల్లో 365 రోజులు కూడా పూర్తి కానున్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పరిస్థితి గురివింద గింజ సామెతలా ఉందని అన్నారు. ఆ పార్టీకి హామీలను జ్ఞాపకం చేయడానికి తమ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆ సందర్భంగా తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ఎలా మోసం చేసిందో ప్రజలకు అర్థం అయ్యేలా వివరిస్తామని కిషన్ రెడ్డి చెప్పారు.





# అల్లు అర్జున్‌పై కేసు

ఆయన భద్రతాసిబ్బందితోపాటు
సంధ్య థియేటర్ యాజమాన్యంపైనా!
మహిళ మృతి నేపథ్యంలో..
అల్లు అర్జున్ వస్తున్నట్టు యాజమాన్యం
సమాచారం ఇవ్వలేదు: పోలీసులు
నేరం రుజువైతే పదేళ్లదాకా జైలు!



# మున్సిపాలిటీల్లో పంచాయతీల విలీనం ఆర్డినెన్స్ సబబే: హైకోర్టు

హైదరాబాద్, డిసెంబరు 5 : సమీపంలో ఉన్న మున్సిపాల్టీల్లో గ్రామపంచాయతీలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్‌ను హైకోర్టు సమర్థించింది. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి తదితర జిల్లాల్లో 51 గ్రామ పంచాయతీలను సమీప మున్సిపాల్టీల్లో విలీనం చేస్తూ సెప్టెంబర్ 2న ఆర్డినెన్స్–3 ని ప్రభుత్వం జారీచేసింది. ఈ ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో నాలుగు వేర్వేరు పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్‌లను చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం గురువారం కొట్టేసింది. పరిపాలనా సౌలభ్యం కోసం ఆర్డినెన్స్‌లు జారీచేసే అధికారం ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేసింది.

హైదరాబాద్‌లో ఫ్లైఓవర్ల నిర్మాణానికి రూ.5,942 కోట్లు

2లో..



ఇస్రో ఖాతాలో
## మరో సక్సెస్

2లో..

# ఇండ్లు కట్టించే బాధ్యత నాది

- ఇల్లు కట్టుకుంటే రూ.5 లక్షలు
- ప్రత్యేక యాప్ లాంచ్ చేసిన సీఎం
- లబ్ధిదారుల ఎంపికలో ఆదివాసీలకు ప్రత్యేక కోటా

తెలంగాణలోని ఇండ్లులేని పేదలకు తీపి కబురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. త్వరలోనే లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వనున్నారు. ఈ మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం డిజైన్ చేసిన ప్రత్యేక యాప్, మోడల్ హౌజ్ నిర్మాణాలను సీఎం రేవంత్ లాంచ్ చేశారు. సెక్రటేరియట్ వేదికగా డిప్యూటీ సీఎం భట్టి, తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు.





**హైదరాబాద్** తెలంగాణలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చింది ప్రభుత్వం. దీని కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన సర్వే యాప్‌ను సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సర్వేను మొదట పైలట్ ప్రాజెక్టు కింద మహబూబ్‌నగర్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్ జిల్లాల్లో చేయనున్నట్టు సీఎం రేవంత్ వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే యాప్‌ను ప్రారంభించిన సందర్భంగా

2లో..



ఇందిరమ్మ ఎమర్జెన్సీలా
## ఉంది రాష్ట్రం : కవిత

2లో..



## కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలి

2లో..

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఓటింగ్

**అమలాపురం** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమ లాపురం లో ఉభయగోదావరి ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుండి ఉపాధ్యాయులు ఓటింగ్ ను ఉప యోగించుకుంటున్నారు.అమలాపురం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశా లలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్ 60 లో మహిళలు ఓటర్లు ఎక్కు వక ఓటు హక్కు వినియోగించు కుంటున్నారు.పోలింగ్ స్టేషన్ వద్ద అమలాపురం పోలీస్ బారి బందో బస్తు ఏర్పాటుచేశారు

# బాధిత కుటుంబాన్ని కలుస్తాం..ఆదుకుంటాం

**- పుష్ప తొక్కిసలాటలో మహిళ మృతిపై బన్నీటీం స్పందన**

**హైదరాబాద్** అల్లు అర్జున్ నటించిన 'పుష్ప ది రూల్' ప్రీమియర్ షో ప్రదర్శనలో భాగంగా సంధ్య థియేటర్ వద్ద బుధవారం రాత్రి తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఇందులో రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు శ్రీతేజ అస్వస్థతకు గురయ్యాడు. ఈ ఘటనపై తాజాగా అల్లు అర్జున్ టీమ్ స్పందించింది. ఇది నిజంగా దురదృష్టకరమని వర్ణించింది. బుధవారం రాత్రి సంధ్య థియేటర్లో జరిగిన ఘటన నిజంగా దురదృష్టకరం. ప్రస్తుతం శ్రీతేజ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మా బృందం ఆ కుటుంబాన్ని కలిసి అవసరమైన సహాయాన్ని అందజేస్తామని ప్రకటించింది.

# కనకమహాలక్ష్మికి మార్గశిర తొలిపూజ

**విశాఖపట్నం** భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి, ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారికి అత్యంత ప్రియమైన మార్గశిర గురువారంలో ఘనంగా తొలిపూజ నిర్వహించా రు. బుధవారం అర్ధరాత్రి నుంచి భక్తులు రాష్ట్ర వ్యాప్తంగా తరలివ చ్చారు. ఈమేరకు ఆలయ అధికా రులు, పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం తెల్లవారు జాము నుంచి అమ్మవారి దర్శనా నికి అనుమతించారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# పుష్ప 2' సినిమాలో రచ్చ లేపుతున్న డైలాగ్స్

**హైదరాబాద్** అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమాలో కొన్ని డైలాగ్స్ వైరల్ అవుతున్నాయి. "ఎవడ్రా బాస్? ఎవడికిరా బాస్?.. ఆడికి, ఆడి కొడుక్కి, ఆడి తమ్ముడికి కూడా నేనే బాస్", "అనంతపురంలో గుండు కొట్టిస్తా" అనే డైలాగ్ చక్కర్లు కొడుతున్నాయి. "నువ్వెంత పావలా వాటా గాడివి" అంటూ మరో డైలాగ్, మెగా ఫ్యామిలీని టార్గెట్ చేశారంటూ తీవ్ర చర్చలకు దారి తీసాయి.

# యోగా క్లాస్‌కు రాలేదని గుంజిళ్లు

**- ఆసుపత్రి పాలయిన విద్యార్థిని**

**ఏలూరు** బుట్టాయిగూడెం మండలం ఇప్పలపాడు ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థిని అస్వస్థతకు గురయింది. అయితే ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. యోగా క్లాసు కి రాలేదని జ్వరంతో ఉన్న విద్యార్థిని తో టీచర్లు గుంజిళ్ళు తియించారని సమాచారం. గుంజిళ్ళు కారణంగా తీవ్ర అస్వస్థతకు గురైన బాలికను బుట్టాయిగూడెం ఆసుపత్రి చికిత్స నిమిత్తం తరలించారు. బాలిక ఇప్పుడు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతుంది. స్కూల్ లో పరిస్థితి బాగోలేదని విద్యార్థులతో మరుగుదొడ్లు , అన్నం గిన్నెలు కడిగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. మధ్యాహ్నం వండిన భోజనం రాత్రి , రాత్రి వండిన భోజనం రేపు పెడుతున్నారని విద్యార్థిని తెలిపింది. తల్లిదండ్రులకి విషయం చెపితే విద్యార్థులను కొడుతున్నారని ఆరోపించింది

## తెలంగాణ సాంస్కృతిక

# సారధి కళాకారుల ప్రచారం



**జయశంకర్ భూపాలపల్లి** : ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రజా కళాయాత్ర తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఓనపాకల కుమార్ నేతృత్వంలో గురువారం ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారాన్ని మహాదేవపూర్ మండలంలో ని చంద్రుపల్లి అన్నారం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నటువంటి ఆరు గ్యారెంటీ ల పైన ప్రజలకు అర్థమయ్యే విధంగా వారి ఆటపాట మాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచే విధంగా కార్యక్రమాన్ని చేపట్టారు కళాయాత్ర కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన ఏర్పడిందని ఈ సందర్భంగా డి.ఎస్.బి సాంస్కృతిక విభాగం మంథని డివిజన్ అధ్యక్షులు రాజ్ సడవల్ మాట్లాడుతూ మహాదేవపూర్ మండలంలో 17 వ రోజు చంద్రుపల్లి అన్నారం గ్రామాలలో పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాయాత్ర చేపట్టారు అని వారు అన్నారు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పై కళాజాత జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే అవగాహన కార్యక్రమం చేపట్టారు అని రాజ్ సడవల్ మాట్లాడారు ప్రభుత్వం ఆరు గ్యారంటీలను మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటగ్యాస్ 500 కే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంపు రైతు రుణమాఫీ రెండు లక్షలకు పైన ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నారు అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భూపాలపల్లి జిల్లా టీం లీడర్ ఓనణపాకల కుమార్, సొదారి సురేందర్, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, చీకట్ల శంకర్, చిలుముల మధుబాబు, జాడి సుమలత, కాస స్వాతి, పులి రాధిక, సెగ్గం శిరీష, గడ్డం నాగమణి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# హ్యాండ్లూమ్ వాక్‌లో పాల్గోన్న ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి** ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా గురువారం రోజు పోచంపల్లి పట్టణంలో హ్యాండ్లూమ్ వాక్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గోన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పోచంపల్లి పట్టణంలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యాండ్లూమ్ వాక్ లో పాల్గోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దమ్మున్న నాయకుడు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కుటుంబాలకు అండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు,అన్ని వర్గాలకు మేలుచేసే కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం చేస్తిందని అన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న కారు..

# ప్రయాణికులకు తీవ్ర గాయాలు

**రంగారెడ్డి** మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. బెంగళూరు జాతీయ రహదారి ఆరంఘర్ చౌరస్తా సమీపంలో డివైడర్ను కారు ఢీకొంది. దాంతో కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# ఏపీ యువతకు గూగుల్ నైపుణ్య శిక్షణ

ఉన్నవారు అంతా వాట్సాప్ వాడుతున్నారు. తాజాగా ఏపీ సర్కార్ కూడా వాట్సాప్ ద్వారా ప్రజలకు పలు సేవలందించే ఆలోచనలో ఉంది. ఇకపై రాష్ట్రంలో పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ మెటాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందాన్ని మంత్రి నారా లోకేష్ కుదుర్చుకున్నారు. ఈ నెలాఖరు నాటికి 100 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకుంది. స్కిల్ సెన్సెస్ చేస్తున్న ప్రభుత్వం వాటి ద్వారా అసెస్‌మెంట్ చేసుకుని యువతకు శిక్షణ ఇప్పించేందుకు ప్రయత్నించనుంది.

## పాఠశాల్లలో మధ్యాహ్నా భోజనం అంశంలో

# హైకోర్టు ఆదేశాలు

పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కమిటీలు సరిగ్గా పని చేసేలా ఆదేశించాలని కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా వేసింది.

# ఇస్రో ఖాతాలో మరో సక్సెస్

యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా – 3తో పాటు మరికొన్ని చిన్న ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. 550 కిలోల బరువున్న ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ రాకెట్ కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. సూర్యుని బాహ్య వాతావరణమైన కరోనాపై పరిశోధన చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఈ తరహా ప్రయోగం చేపట్టడం ప్రపంచంలోనే ఇదే మొదటిసారని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ తెలిపింది. కాగా, బుధవారం ఈ ప్రయోగం నిర్వహించాల్సి ఉండగా సాంకేతిక కారణాలతో గురువారానికి వాయిదా పడింది.పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమ్‌నాథ్ హర్షం వ్యక్తం చేస్తూ శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ప్రోబా – 3 ఉపగ్రహాలను విజయవంతంగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టగలిగామన్నారు. అలాగే, ప్రోబా తదుపరి చేపట్టబోయే ప్రయోగాలను ఆయన విషెష్ చెప్పారు. ఇస్రో వాణిజ్య విభాగం న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ భాగస్వామ్యంతో ఈ ప్రయోగం చేపట్టామని పీఎస్ఎల్వీకి మరిన్ని అవకాశాలు కల్పించిన ఎన్ఎస్ఐఎల్‌కు ధన్యవాదాలు తెలిపారు. డిసెంబరులో స్పేటెక్స్ పేరుతో పీఎస్ఎల్వీ – సీ60 ప్రయోగం ఉంటుందని చెప్పారు. ఈ ఉపగ్రహంతోనే ఆదిత్య ఎల్ – 1 సోలార్ మిషన్ కొనసాగుతుందన్నారు.ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా 3తో పాటు మరికొన్ని చిన్న ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ – సీ59 రాకెట్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. సూర్యుని బాహ్య వాతావరణమైన కరోనాపై పరిశోధన చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం కాగా కృత్రిమ సూర్యగ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఉపగ్రహాలను నింగిలోకి పంపింది. ప్రోబా 3 మిషన్‌లో కరోనాగ్రాఫ్ స్పేస్ క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్ క్రాఫ్ట్ ఉన్నాయి. ఈ 2 ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి. ఈ ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుని బయటి పొర కరోనాను అధ్యయనం చేస్తాయి.

# డీజిల్ ఆటోలన్నీ ఔటర్ అవతలకు..

రోడ్డు అవతలకు పంపించాలంటూ కొత్త ప్రస్తావనను తెరపైకి తీసుకొచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రస్తుతం నగరంలో తిరుగుతున్న డీజిల్ ఆటోలను ఔటర్ రింగు రోడ్డు అవతలికి పంపించాలని ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేసేలా ప్రభుత్వ తరపు నుంచి కొత్త రాయతీలు, పథకాలు తీసుకురావాలని రవాణా శాఖకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. డీజిల్ ఆటోల డ్రైవర్లు గిట్టుబాటు ధరలు లేక కిరోసిన్ పోసుకుని నడిపిస్తున్నారని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి అలాంటివాళ్లను పట్టుకుని ఫైన్లు వేస్తే ఓ బాధ, పట్టుకోకపోతే మరో బాధ అంటూ చెప్పుకొచ్చారు. పట్టుకుంటే పిల్లికి కోపం పట్టుకోకపోతే ఎలుకలకు శాపం అన్నట్టుగా రవాణా శాఖ పరిస్థితి తయారైందని రేవంత్ రెడ్డి వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని తీసుకొచ్చి తమ కడుపు కొట్టాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు తీవ్ర స్థాయిలో నిరసనలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్న విషయం తెలిసిందే. కాగా ఇలాంటి సమయంలో మరోసారి ఆటో డ్రైవర్లను ఆందోళన పెట్టే వ్యాఖ్యలు చేయటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే రవాణా శాఖ ఆధ్వర్యంలో ఐమాక్స్ థియేటర్ పక్కన ఉన్న హెచ్ఎండీఏ గ్రౌండ్లో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కొత్త లోగోను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. టీజీటీడీ అంటూ ఉన్న కొత్త లోగోను రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. దీంతో పాటు ఆర్టీసీ సాధించిన విజయాలపై బ్రౌచర్‌ను కూడా విడుదల చేశారు. సభా వేదికగా స్క్రాపింగ్ పాలసీ ఆర్డర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# కౌశిక్‌రెడ్డి అరెస్టు.. హైడ్రామా!




కౌశిక్‌రెడ్డి ఇంటికి హరీశ్ రావు వెళ్లారు. మీ దగ్గర ఎఫ్ఐఆర్ ఉందా? నోటీసులు ఇచ్చారా? అని పోలీసులను హరీశ్ ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ ఉన్నందున నోటీసులు ఇవ్వాల్సిన అవసరం లేదని పోలీసులు చెప్పారు. ఎఫ్ఐఆర్ చూపించాలని అడగగా.. ప్రస్తుతం తమ దగ్గర లేదని చెప్పిన పోలీసులు అక్కడి నుంచి హరీశ్‌ను అదుపులోకి తీసుకొని గచ్చిబౌలి పోలీసస్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో కౌశిక్ ఇంటివద్ద హరీశ్ అభిమానులు ఆందోళన చేయడంతో కాస్త ఉద్రిక్తత నెలకొంది. ఇక కౌశిక్‌రెడ్డి నివాసం వద్దకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి రాగా వారినీ పోలీసులు అదుపులోకి తీసుకొని రాయదుర్గం పోలీసస్టేషన్‌కు తరలించారు. హరీశ్ అరెస్టు విషయం తెలియడంతో పార్టీ శ్రేణులు అక్కడికి తరలివచ్చాయి. వెంటనే ఆయన్ను విడుదల చేయాలని స్టేషన్ ముందు బైఠాయించారు. కాగా గచ్చిబౌలి పీఎసలో ఉన్న హరీశ్‌ను కలిసేందుకు బీఆర్ఎస్ నేతలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాగంటి గోపినాథ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు హరీశ్‌ను కలిశారు. రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లోని జగదీశ్వర్‌రెడ్డిని పలువురు నేతలు కలిశారు. హరీశ్‌ను కలిసిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన కౌశిక్‌రెడ్డిపై కేసు పెట్టడం దారుణమన్నారు. ఉదయం నుంచి అరగంటకో సెక్షన్ మారుస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే పల్లా, ఎర్రబెల్లి మాట్లాడుతూ రేవంత్ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు నేరవేర్చడంలో విఫలమయ్యారని, దానిని ప్రశించినందుకు బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కాగా హరీశ్ అరెస్టును నిరసిస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ కార్యకర్తలు దహనం చేశారు. మెదక్ జిల్లా నర్సాపూర్ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే సునీతా రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి, సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, హరీశ్ అరెస్టు చేశారని ఆరోపిస్తూ ఇందుకు నిరసనగా శుక్రవారం నెక్లసరోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు చేపట్టేందుకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది.



## ప్రవహించే గంగా నదిలో స్నానం ఆచరిస్తే తిరిగి పునర్జన్మ ఉంటుందని నమ్మకం: బండారు సుధాకర్‌రెడ్డి శివాలయాల్లో అత్యంత పవిత్రమైన 12 ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన విశ్వేశ్వర లింగం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : హయత్ నగర్ రియల్ ఎస్టేట్ సంస్థల అధిపతులు.బండారు సుధాకర్ రెడ్డి మిత్ర బృందం హిందువులకు అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం వారణాసిలో (కాశి) నగరాన్ని సందర్శించి, కాశీ విశ్వనాథ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన, బండారు సుధాకర్ రెడ్డి, సంకిపల్లి నరసింహారెడ్డి, బొప్పిడి అరుణాకర్ రెడ్డి, మునగాల శేఖర్ రెడ్డి, బసిరెడ్డి మల్లారెడ్డి, పొన్నాల రాజు రెడ్డి, పిశాటి వెంకటరెడ్డి, అమ్మిరెడ్డి భూపాల్ రెడ్డి, నల్లనికి కిరణ్, తదితరులు పవిత్ర గంగా నదిలో స్నానాలు చేసి, అత్యంత పవిత్రమైన 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన విశ్వేశ్వర లింగం ఇక్కడ ఉంది అన్నారు, బౌద్ధులకు, జైనులకు కూడా ఇది పుణ్యక్షేత్రం వారణాసి ప్రపంచంలో ఉన్న నగరాల్లో అత్యంత పురాతమైందని ఈ సందర్భంగా వారు తెలిపారు



## పెందోట వారి వివాహంలో పాల్గొని అఖిలేష్-ఉషశ్రీ నూతన వధూవరులను ఆశీర్వదించిన పూర్వ ఉపాధ్యాయులు కల్లెట్ల నర్సింగ్ సాగర్-మహమ్మద్ అల్తాఫ్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హయత్ నగర్ ఎస్ వి ఎస్ ఫంక్షన్ హాల్లో పూర్వ ఉపాధ్యాయిని పెందోట రాజేశ్వరి–ప్రభాకర్ వారి వివాహ మహోత్సవంలో నూతన వధూవరులు, అఖిలేష్–ఉషశ్రీలను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కల్లెట్ల నర్సింగ్ సాగర్, మహమ్మద్ అల్తాఫ్, అక్కన్నపల్లి వీరయ్య, పోలోజు సింధుజ– శివప్రసాద్, రాజేశ్వరి–ప్రభాకర్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ ఫాంహౌస్ నుంచి

# బయటకు వచ్చి మాట్లాడాలి

హైదరాబాద్,డిసెంబర్ 5 (ఆర్ఎన్ఎ): బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిన్న డ్రోన్ కేసులో కక్షపూరితంగా అరెస్ట్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అధికారం పోయాక కార్యకర్తలు గుర్తుకువస్తున్నారని విమర్శించారు.హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గంధపు చెక్కల వ్యాపారి అంటూ ఒక బీఆర్ఎస్ నాయకుడు అగౌరవంగా మాట్లాడారని మండిపడ్డారు. కోమటిరెడ్డి సోదరుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ వారికి లేదన్నారు. తెలంగాణ కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కక్షపూరిత రాజకీయాలు చేయదన్నారు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీకి రాని నాయకుడు ప్రతిపక్ష నేత ఎలా అవుతారని ప్రశ్నించారు. కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి మాట్లాడాలన్నారు.

# అల్లు అర్జున్‌పై కేసు



సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన నేపథ్యంలో.. సినీ నటుడు అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు సంధ్య థియేటర్ యాజమాన్యంపైన, అల్లు అర్జున్ సెక్యూరిటీ సిబ్బందిపైనా భారత న్యాయ సంహితలోని సెక్షన్ 105 (హత్య కిందకు రాని ప్రాణనష్టం కేసుల్లో పెట్టే సెక్షన్), 118(1) (ప్రమాదకరంగా వ్యవహరించడం ద్వారా వేరే వ్యక్తులు గాయపడేందుకు కారణం కావడం) వంటి నాన్ బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసినట్లు సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్ యాదవ్ తెలిపారు. ఈ తరహా కేసుల్లో నేరం రుజువైతే గరిష్ఠంగా పదేళ్ల దాకా జైలు శిక్ష పడే అవకాశం ఉంది (గతంలో సల్మాన్‌ఖాన్‌పై పెట్టిన ఐపీసీ 304 సెక్షన్ బీఎన్ఎస్‌లోని సెక్షన్ 105తో సమానం). ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య 70 ఎంఎం థియేటర్‌లో 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో రేవతి(39) అనే మహిళ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆమె కుమారుడు శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉంది. ఈ తొక్కిసలాటలో మరికొంతమందికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యంపై విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో పోలీస్ ఉన్నతాధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. గురువారం సాయంత్రం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో సెంట్రల్ జోన్ డీసీపీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ప్రీమియర్ షో వీక్షించడానికి హీరో అల్లు అర్జున్ వస్తున్నట్లు సంధ్య థియేటర్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వలేదని.. హీరో థియేటర్‌లోకి ప్రవేశించడానికి అనువుగా ఉండేలా ప్రత్యేక ప్రవేశ ద్వారం ఏర్పాటు చేయలేదని డీసీపీ తెలిపారు. అభిమానులను నియంత్రించే ఏర్పాట్లుగానీ.. ముందస్తుగా ప్రత్యేక భద్రతా చర్యలుగానీ తీసుకోలేదని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రైవేటు భద్రతా సిబ్బందితో థియేటర్ వద్దకు వచ్చిన అల్లు అర్జున్ నేరుగా థియేటర్‌లోకి వెళ్లకుండా సమీపంలోని క్రిస్టల్ హోటల్ నుంచి ఓపెన్ టాప్ కారులో అభివాదం చేసుకుంటూ లోపలికి వచ్చారని.. ఆయన్ను చూడటానికి, సెల్ఫీలు దిగడానికి అభిమానులు పెద్ద ఎత్తున ఎగబడటం, వందలాది మంది ఒక్కసారిగా చొచ్చుకురావడంతో తొక్కిసలాట జరిగినట్లు విచారణలో తేలిందని డీసీపీ తెలిపారు. ఈ ఘటనలో మరణించిన రేవతి భర్త భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, విచారణ అనంతరం బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాగా.. రేవతి మృతదేహానికి గురువారం సాయంత్రం పోస్ట్‌మార్టం పూర్తయ్యిందని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ తెలిపారు. మృతదేహాన్ని వారి కుటుంబసభ్యులకు అప్పగించామని వివరించారు.

# అల్లీపూర్‌లో ప్రపంచ మృత్తికా దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 5 : ప్రపంచ నేల మృత్తికా దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ రైతు వేదికలో పొలాస వ్యవసాయ విశ్వావిద్యాలయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ విస్తరణ అధికారిని పి. సుమలత ఆధ్వర్యంలో మృత్తికా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రైతులకు నేల సంరక్షణ,మృత్తికా పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకంపై వ్యవసాయ విస్తరణ అధికారిని, శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా అల్లీపూర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సుమలత మాట్లాడుతూ రైతుల ఆదాయం పెరగాలంటే తప్పనిసరిగా పంటలు దిగుబడి పెరగాలని, కానీ ప్రస్తుతం రైతులు పంటల దిగుబడి పెంచే క్రమంలో మోతాదుకు మించి ఎరువుల వాడకంతో భూమి కాలుష్యం చెంది, భూమిలోని పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు, వానపాముల సంతతి క్రమంగా క్షీణిస్తుందన్నారు. అదేవిధంగా నేలలో సేంద్రియ కర్బన పదార్థం తగ్గడం వల్ల పంటల దిగుబడి క్రమక్రమంగా తగ్గుతుందన్నారు. మోతాదుకు మించి ఎరువులు వాడడం వల్ల భూమిలో లవణ సాంద్రత పెరిగి తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. పెరుగుతున్న జనాభా తగ్గట్టుగా పంటలు దిగుబడి పెంచాలంటే తప్పనిసరిగా నేల ఆరోగ్యాన్ని కాపాడాలి, ఇందులో భాగంగానే వేసవి వానకాలంలో పచ్చిరొట్ట పంటల పెంపకం మట్టి నమూనా పరీక్ష చేయించుకోవడం, వాటి ఫలితాలు ఆధారంగా మాత్రమే నియమిత మోతాదులో ఎరువులు వాడుకోవడంతో, ఆదాయం




పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలాస వ్యవసాయ విశ్వావిద్యలయ శాస్త్రవేత్తలు డాక్టర్ రవికుమార్, రజనీ దేవి, సాయినాథ్, రజినీకాంత్, రైతు ఐక్య కమిటీ చెర్మన్ అత్తినేని శంకర్, రాజన్న, గంగారాజం, కట్ట రాజేష్, తిరుమల శంకర్, మా గాంధీ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు

దేవరకొండ డిసెంబర్ 05 వార్త మిర్రర్ : ప్రభుత్వ విద్యా సంస్థలకు అందించే బియ్యం నాసిరకం నాణ్యతలేని బియ్యాన్ని సరఫరా చేయడం ద్వారా ఆ బియ్య తో వండిన ఆహారాన్ని తినడం వలన విద్యార్థులు అనేక చోట్ల నిత్యం అస్వస్థతకు గురవుతున్నారని గురువారం నాడు దేవరకొండ మండలంలోని పెంచికల్పాడు వద్ద ఉన్న మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజనంలో నాణ్యతలేని బియ్యంతో వండిన ఆహారాన్ని తిని ఐదుగురు విద్యార్థులు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని నిత్యం ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న అధికారుల పర్యవేక్షణ కొరవడిందని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నాణ్యత గల ఆహారాన్ని అందించాలని అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు నిత్యం పర్యవేక్షించాల చూడాలని మధ్యాహ్న భోజనానికి పెంచిన బిల్లులను వెంటనే అమలు చేయాలని పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులుదాసరి రమేష్, నాయక్ సిద్ధార్థ తదితరులు ఉన్నారు.



# దీపావళి రోజున ప్రారంభించిన దీపం -2 పథకం రాష్ట్రవ్యాప్తంగా ఊహించిన దానికంటే అద్భుతమైన స్పందన

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విశాఖపట్నం వార్త మిర్రర్ : దీపావళి రోజున ప్రారంభించిన దీపం -2 పథకం రాష్ట్ర వ్యాప్తంగా ఊహించిన దానికంటే అద్భుతమైన స్పందన ప్రజలు నుంచి ముఖ్యంగా మహిళల నుంచి స్పష్టంగా కనపడుతుంది అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామం రామాలయం వీధిలో దీపం-2 పథకం క్రింద అనకాపల్లి శాసనసభ్యులు శ్రీ కొనతల రామకృష్ణ గారితో కలిసి ఆయన నేరుగా లబ్ధిదారుడైన కందులా ఈశ్వర్రావు గృహానికి వెళ్లి గ్యాస్ స్టవ్ వెలిగించి టీ చేసి ఇచ్చినట్లు చెప్పారు. కుటుంబ సభ్యులతో కలిసి టి త్రాగానన్నారు గతంలో గ్యాస్ స్టవ్ లేని సమయంలో కట్టెలు తెచ్చి, ఆరబెట్టి, ఇలా ఎన్నో కస్టాలు పడేవారమని చెప్పినట్లు ఆయన తెలిపారు. నేడు ఫోన్ చేస్తే ఇంటికే గ్యాస్ వస్తుందన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు గా 1 కోటి 55 ఏబై ఐదు లక్షల గ్యాస్ కనెక్ష న్లు ఉన్నాయి అని అందులో 81 లక్షల దీపం -2 పథకం క్రింద ఉచిత గ్యాస్ సిలిండర్లు బుక్ చేసకున్నారు అని తెలిపారు. ప్రతి ఇంటికి దీపం -2 పథకం క్రింద సంత్సరనికి 3 సిలిండర్లుచప్పున, ప్రతి ఒక సిలిండరకు 850/- రూపాయలు సబ్సిడీ 48 గంటల్లోనే లబ్ధిదారులు ఖాతాలో పడే విదంగా ఏర్పాట్లు చేసామని అన్నారు. అలాగే అనకాపల్లి జిల్లాలో 2 లక్షల 20 వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని అందులో 1 లక్ష 75 వేల మంది బుక్



చేసుకున్నారు అని, ఈ పథకం చాలా పరదర్శకంగా ఎటువంటి అవినీతి ఆలసత్వం లేకుండ అమలు చేతున్నామన్నరు. ప్రభుత్వం నుంచి మూడే నిబంధనలు పెట్టమని అందులో ఒకటి గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండాలి రెండు ఆధార్, మూడు రైస్ కార్డు ఉండాలి అన్నారు. పై మూడు ఉండి దీపం పథకం రాకపోతే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి పిర్యాధు చెయ్యాలని వెంటనే అధికారులు స్పందిస్తారు, జిల్లా స్థాయిలోఅయితే కలెక్టర్ గారు, జాయింట్ కలెక్టర్ గారు పర్యవేక్షస్తారు అయన తెలిపారు. సంత్సరానికి 2 వేల 8 వందల 40 కోట్ల రూపాయలు సూపర్ 6 లో భాగంగా ఈ పథకానికి ఇస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయుషా జిల్లా పౌరసరఫరాలు అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి, అనకాపల్లి తహసీల్దార్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# టిపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ గా నర్రా బాలు

దేవరకొండ డిసెంబర్ 05 వార్త మిర్రర్: కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్స్ లో పార్టీని మరింత బలోపేతం చేస్తానని నూతనంగా ఎన్నికైన టిపిసిసి మీడియా కమ్యూనికేషన్స్ నల్లగొండ జిల్లా కన్వీనర్ నర్ర బాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న నాకు జిల్లా స్థాయిలో మీడియా కమ్యూనికేషన్స్ కన్వీనర్ గా తన నియామకానికి సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీ బలోపేతానికి తను అహర్నిశలు కృషి చేస్తానని సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ ని మరింత ముందుకు తీసుకెళ్తానని వారు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కి పార్టీ విధేయత కు విశ్వసనీయతకు కట్టుబడి ఉంటారని ఆయన తెలిపారు.అనంతరం తన నియామకానికి సహకరించిన టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పార్లమెంట్ సభ్యులు కుందురూ రఘువీర్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సామ రామ్మోహన్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# వివాహ వేడుకలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మహమ్మద్ కాలేక్

సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 5:( వార్త మిర్రర్) : నారాయణపూర్ మండలం జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైకని రసూల్ యాదయ్య రెండో కుమారుడు బైకాని కృష్ణ వివాహ వేడుక మర్రిగూడ మండల కేంద్రంలో స్థానిక పంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్ పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,సీపీఐ జనగాం గ్రామ సహాయ కార్యదర్శి భైకని రాజు,జైపాల్ తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్‌రెడ్డి ఘన విజయం

**2.16 లక్షల ఓట్ల మెజారిటీతో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన జక్కిడి శివ చరణ్ రెడ్డి**

**తన గెలుపుకు సహకరించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు**

ఎల్బీనగర్,5 డిసెంబర్ : రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ప దవికి పోటా పోటీగా జరిగిన రాష్ట్రస్థాయి ఎన్నికలలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పై జక్కిడి శివ చరణ్ రెడ్డి 2.16 లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. ఎల్బీనగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, తనకు ఊహ తెలిసి నప్పటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న జక్కిడి ప్రభాకర్ రెడ్డి కుమారుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం, యూత్ కాంగ్రెస్ విభాగంలో చురుకైన నాయకుడిలా పనిచేస్తూ ఎల్బీనగర్ తో పాటు రాష్ట్ర



వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తున్నాడు. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు కృషి చేశాడు. ప్రస్తుతం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్ష కు జరిగిన ఎన్నికలలో జక్కిడి శివ చరణ్ రెడ్డి అధిక మెజారిటీతో విజయం సాధించి తన ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా జెక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ తో పాటు రాష్ట్ర మంత్రుల సలహాలు, సూచనలతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి యువజన కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా తయారు చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రచారంతో పాటు రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అయ్యేంతవరకు కష్టపడి పనిచేస్తానని చరణ్ తెలిపారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఘన విజయం సాధించడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,రాష్ట్ర మంత్రివర్గానికి,ఎంపీ, ఎమ్మెల్యేలకు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు శివ చరణ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జర్పుల లక్ష్మీ తిరుపతి

డిండి డిసెంబర్ 05 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా బుధవారం నాడు వెలువడిన ఫలితాలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మీ తిరుపతి ఎంపికయ్యారు. అనంతరం నూతనంగా ఎంపికైన యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ప్రతాప్ నగర్ గ్రామ సర్పంచిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులకు మిత్రులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలుపొందిన అందరికీ హృదయపూర్వక అభినందనలు

## ::: కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన, నా మిత్రులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ రాజకీయంగా ఇంకా ఉన్నతస్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ యువజన కాంగ్రెస్ యువ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలకు అందేలా మనమందరం కృషి చేయాలని తెలిపారు






# దేశ రాజధాని న్యూఢిల్లీ జంతర్ మంతర్ లో ఓబీసీ డిమాండ్ల సాధన కోసం నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : దేశ రాజధాని న్యూఢిల్లీ జంతర్ మంతర్ లో ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓబీసీ డిమాండ్ల సాధనకోసం నిర్వహించిన ధర్నా లో పాల్గొన్న తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ శ్రీనివాస్ గౌడ్, మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హన్మంతరావు, పలువురు ఎంపీ లు, వివిధ పార్టీల నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శంకర్ రావు, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేషాచారి, గౌడ సంఘం జేఏసీ చైర్మన్ బాలగొని బాలరాజు గౌడ్, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కులకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ విద్యార్థి విభాగం అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురుకులం కేజీబీవీలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు


దేవరకొండ డిసెంబర్ 05 వార్త మిర్రర్: దేవరకొండ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దేవరకొండ మండలంలోని పెంచికల్ పహాడ్ లో స్థానిక బాలికల గిరిజన గురుకులం, కేజీబీవీ లలో ప్రజా విజయోత్సవాల సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు బాల్యవివాహాలు సోషల్ విప్స్ బాలికలపై లైంగిక వేధింపుల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా నిరోధక చట్టం వ్యక్తిగత పరిశుభ్రత విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత ల గురించి అవగాహన కల్పించారు. బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ ఏ సి డి పి ఓ అనురాధ ఖాతేజా డీసీపీవో గణేష్ సూపర్వైజర్లు విజయలక్ష్మి రాధా చిట్టెమ్మ సత్యకుమారి శోభా ప్రసన్న మేరీ పద్మ స్పెషల్ ఆఫీసర్ సావిత్రి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రివర్యులు, నారా చంద్రబాబు నాయుడు ఘన స్వాగతం పలికిన దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం వార్త మిర్రర్ : ఈరోజు విశాఖ నగరానికి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, పెద్దలు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి విశాఖ విమానాశ్రయం లో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా దక్షిణ నియోజకవర్గ అబివృద్ధి కి సంబంధించిన పలు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, కూటమి పార్టీ పెద్దలు పాల్గొన్నారు...



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన పాటించని వైద్యాధికారి



## వైద్యాధికారి బాటలోనే దవాఖాన సిబ్బంది

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆస్పత్రికి వచ్చే ప్రజలు**

**ప్రజా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వపరమైన చర్యలు తప్పవు**

**మండల వైద్యాధికారి, సిబ్బంది పనితీరును కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమాచార హక్కు చట్టం సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి**

**సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్**

డిండి డిసెంబర్ 05 వార్త మిర్రర్ : మంచి వైద్యంతో రోగులకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడంలో తన వంతు పాత్ర పోషించాల్సిన వైద్యాధికారి విధి నిర్వహణలో సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు ఏమీ బాగోలేదని విమర్శలు ఎదుర్కొంటున్నారు. నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య అధికారితోపాటు సంబంధిత సిబ్బంది సమయపాలన పాటించకుండా వారి ఇష్టాసారంగా విధులు నిర్వర్తిస్తున్నారని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ తెలిపారు. గడచిన రెండు,మూడు రోజులలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వర్తించాల్సిన మెడికల్ ఆఫీసర్ వారి సిబ్బంది మధ్యాహ్నం రెండు గంటల లోపే వెళ్ళిపోతున్నారని ఆయన మండిపడ్డారు. ఇదే విషయమై సంబంధిత అధికారిని చరవాణి ద్వారా సమాచారం అడగగా స్పందించడం లేదని వారు తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతా వారి ఇష్ట రాజ్యాంగ మమ్మల్ని అడిగే వారే లేరు అనే నానుడి తో వారు ఇష్టానుసారంగా విధులు నిర్వర్తిస్తున్నారని వారు తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు సరైన సమయపాలన పాటించకపోవడం పట్ల అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద సిబ్బంది కోసం ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. సర్కార్ వైద్యం కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో అమలుపరచడంలో ఆసుపత్రి అధికారి ఆసుపత్రి సిబ్బంది నీరుగారుస్తున్నారని వారు తెలిపారు. ఇదే విషయమై డిప్యూటీ డీఎంహెచ్వోను వివరణ కోరిని వారు స్పందిస్తూ డిండి మెడికల్ ఆఫీసర్ గురువారం నాడు సెలవులో ఉన్నారని తెలుపగా ఆసుపత్రిలో సిబ్బంది ఎంతమంది ఉన్నారని వారిని కోరగా తనకేమీ తెలియదు అంటూ వారు మాటను దాటవేశారని రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమాచార హక్కు చట్టం-2005 సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదని వారు మండిపడ్డారు. ప్రభుత్వపరమైన కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం సూచిక బోర్డు లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.ప్రభుత్వం కోసం ప్రజల పక్షాన పని చేయాల్సిన ప్రభుత్వ ఆరోగ్య అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ ఇలాంటి సంఘటనలు మండల కేంద్రంలో మళ్లీ పునరావృతం కాకుండా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని అవసరమైతే ప్రజా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ఇలాంటి సిబ్బంది వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ తెలియజేశారు. నిరుపేదల అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలను నిర్లక్ష్యం చేస్తే అధికారులను ఉపేక్షించకుండా ఉన్నతాధికారుల పనితీరు ఉండాలని ఆయన కోరారు.

### సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

డిండి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ సిబ్బంది ల గురించి




డిప్యూటీ ను వార్త మిర్రర్ విలేకరి వివరణ కోరగా ఆయన స్పందిస్తూ తమ దృష్టికి సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ తీసుకువచ్చారని శుక్రవారం నాడు డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తామని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. ప్రజా ఆరోగ్యం విషయంలో అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ పరమైన చర్యలు తప్పవని ఆసుపత్రిలో నిరుపేదల పట్ల అసభ్యకరంగా అవమానకరంగా వ్యవహరించే సిబ్బందిపై కూడా చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు. నామమాత్రంగా విధులు నిర్వర్తించే సిబ్బంది అధికారులపై జిల్లా ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు ఉంటాయని డిప్యూటీ డిఎంహెచ్వో కేస రవి అన్నారు.





## దేవరకొండ మోడల్ స్కూల్లో ఫుడ్ పాయిజన్

### విద్యార్థులను ఆసుపత్రికి తరలించిన ఏబీవీపీ కార్యకర్తలు

దేవరకొండ డిసెంబర్ 05 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండలోని పెంచికల్ పహాడ్ లోని మోడల్ పాఠశాలలో గురువారం నాడు ఐదుగురు విద్యార్థులు మధ్యాహ్న సమయంలో మోడల్ పాఠశాలలో భోజనం చేసిన తర్వాత ఐదుగురు విద్యార్థులకి ఫుడ్ పాయిజన్ అయ్యి వాంతులు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులను దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. అనంతరం నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో పీఏ పల్లి మోడల్ కాలేజ్ హాస్టల్ లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటన మరువక ముందే 24 గంటలలో దేవరకొండ మోడల్ స్కూల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో ఐదుగురు విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారని వారన్నారు. ఇలాంటి సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్న నల్గొండ జిల్లా అధికారులు,మంత్రులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో వరసుగా హాస్టల్లో ఫుడ్ పాయింట్స్ జరుగుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడటం ప్రభుత్వం సిగ్గుచేటు అని వారు తెలిపారు.నల్లగొండ జిల్లా విద్యాధికారి కేవలం నల్లగొండ జిల్లా నే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం తింటూ ఫుడ్ పాయిజన్ కావడంతో హాస్పిటల్ బారిన పడుతున్నారని అని వారు అన్నారు.ప్రభుత్వ హాస్టల్స్ నిర్లక్ష్యానికి గురవుతున్న ప్రభుత్వానికి ఎందుకు చిత్తశుద్ధి లేదని ప్రశ్నించారు.స్వయంగా సీఎం హాస్టల్స్ సందర్శించాలని అధికారులు సూచించినప్పటికీ కూడా ఎందుకు అధికారులకు ఇంత నిర్లక్ష్యమని మండిపడ్డారు. సంఘటనపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి మోడల్ స్కూల్లోకి వస్తున్నటువంటి బియ్యం గోదాములన్ని తనిఖీలు చేసి నాణ్యమైన బియ్యాన్ని అందించాలి దీనికి కారణమైన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని , అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. వారితో పాటు దేవరకొండ నగర కార్యదర్శి అంకూరి శ్రీకాంత్, దమ్ముచుఅమితేష్ , మేడముని సంతోష్, రాహుల్, అఖిల్, ఉమర్ ఫరూక్, పవన్, ప్రేమ్ తదితరులు ఉన్నారు.



## దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కిన్నెర హరికృష్ణ

దేవరకొండ డిసెంబర్ 05 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కిన్నెర హరికృష్ణ రెండవ సారి ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. తను నమ్ముకున్న రాజకీయ గురువు ఎమ్మెల్యే బాలునాయక్ అడుగుజాడాలో నడుస్తూ, 2007 నుండి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘంమైన ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షునిగా ఎన్నికైనా కిన్నెర హరికృష్ణ ఎమ్మెల్యే బాలునాయక్ ప్రోత్సహంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీకోసం పనిచేస్తూ ఏంచేలాంచెలుగా రాజకీయంగా 4 సంవత్సరాలపాటు ఎన్ ఎస్ యు ఐ లో పనిచేసిన అనంతరం 2012లో యువజన కాంగ్రెస్ చందంపేట మండల అధ్యక్షులుగా పనిచేశారు.2020 జాతీయ యువజన కాంగ్రెస్ నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో బాలునాయక్ ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా విజయం సాధించారు. దేవరకొండ నియోజకవర్గం లో యువజన కాంగ్రెస్ నీ బలోపేతం చేస్తూ, ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పైన పోరాటలు సాగించి, బాలునాయక్ కి అత్యంత నమ్మకస్తునిలో ఒకనిగా, ప్రధాన అనుచరునిగా ఎదిగిన హరికృష్ణని గత సెప్టెంబర్ నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఎమ్మెల్యే బాలునాయక్ మరోసారి అవకాశం కల్పించి పోటీలో ఉంచారు, నిన్న సాయంత్రం వెలువడిన ఫలితాలలో రెండోసారి అధ్యక్షుని ఘన విజయం సాధించారు.






## తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని కార్యకర్తలకు ఇచ్చి మనోధైర్యాన్ని నింపాలి

### ఉమ్మడి రాష్ట్రాలలో సుమారు 65 లక్షల సభ్యత్వ నమోదు కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 05 : చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని స్వర్గీయ వెలిమినేటి మాధవ రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ 2024 2026 సభ్యత్వ నమోదు కార్యక్రమాని టిడిపి పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య శ్రీకారం చుట్టినారు. తనంతరం మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరినారు. ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని కార్యకర్తలకు ఇచ్చి మనోధైర్యాన్ని నింపుతూ గ్రామాల ప్రయోజనాల కొరకు కార్యకర్తలని సిద్ధం కావాలని కోరినారు.ఇప్పటివరకు ఉమ్మడి రాష్ట్రాలలో సుమారు 65 లక్షల సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగిందని తెలిపినారు మన ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ కనుల ముందు కనిపిస్తూ ఉంటాయి. మున్సిపల్ టిడిపి అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్,నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్ గౌడ్, వర్కాల వెంకటేశం గౌడ్,పాశం రఘుపతి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, తడిక కోటేష్, గోగినేని కృష్ణ తేజ, ముత్యాల పాపిరెడ్డి, గుమ్మడి అంజిరెడ్డి, తూర్పునూరు శీను, చెరుకు అశోక్, బోదుల గణేష్, గుర్రం నరసింహ, అంతటి కృష్ణయ్య, బండారు నరసింహ, సంజయ్,తదితరులు పాల్గొన్నారు..

# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం ప్రసాద్ కుమార్

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 5 : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మద్గుల్ చిట్టంపల్లి లోని డి పి ఆర్ సి భవనంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ. దివ్యాంగులు మిగిలిన అందరితో సమానం. సమాజంలో వారు కూడా భాగం.దివ్యాంగులు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గుంయ్యారు.మానవత్వంతో ఇప్పుడు సహాయం చేద్దామంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేవు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పుడు ఏ మంచి పని చేద్దామన్నా రాష్ట్ర ప్రభుత్వానికి వీలు కాని పరిస్థితి.అయినప్పటికీ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు వస్తున్నాయి. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు అమలు చేస్తున్నారు.ఆర్థిక పరిస్థితి మెరుగైతే మిగిలిన హామీలను అమలు చేస్తారు. కొంత కాలం ఒపిక పడితే అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయి. దివ్యాంగుల పట్ల మానవత్వం ఉండాలి, వారిని మనతో సమానంగా చూడాలి, అంతే కానీ చిన్న చూపు ఉండకూడదు.ఏ సమస్యల నైనా విస్మరించవచ్చు కాని దివ్యాంగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదు. దివ్యాంగుల సమస్యలను పట్టించుకోని వారే నిజమైన అంగవైకల్యం ఉన్నవారు.గతంలో దివ్యాంగులకు పెన్షన్ లేని కారణంగా ఇబ్బందులు పడేవారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తుండడంతో ప్రస్తుతం ఇబ్బందులు తగ్గాయి. దివ్యాంగులు ఒకరిపై ఆధారపడకుండా స్వంతంగా బతకడానికి అవసరమైన ప్రయత్నాలు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాలలో స్పెషల్ కోటాను సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో స్వంతంగా వ్యాపారులు చేసుకుని స్వతంత్రంగా, ఆత్మగౌరవంతో బతకాలి. వికలాంగులు తమ లోపాన్ని అదిగమించి అనేక రంగాలలో రాణిస్తున్నారు. అంగవైకల్యాన్ని అధిగమించి స్టిఫేన్ హాకింగ్ ప్రపంచ ప్రసిద్ధ భౌగోళిక శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు.ప్రభుత్వ పరంగా మీకు సహాయం చేయడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధం.మా గ్యాక్ ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిల్ లు, ఇతర పరికరాలు కావలసిన వారికి చేయూత అందిస్తాను ఈ సందర్భంగా దివ్యాంగుల క్రీడలలో విజేతలకు బహుమతులు



అంగన్వాడీ పిల్లలకు యూనిఫాం దుస్తులను స్పీకర్ పంపిణీ చేశారు.దివ్యాంగుల ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన మీ అందరికీ ధన్యవాదాలు.తెలిపారు జిల్లా ఐసిడిసి ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముక్తార్ శంషాద్ బేగం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, దివ్యాంగులు.తదితరులు పాల్గొన్నారు

## బాగున్నావా శ్రీనివాస్



ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శంషాబాద్ కు చెందిన మాచర్ల శ్రీనివాస్ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన సందర్భంగా. మాచర్ల శ్రీనివాస్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు పార్టీకి అండగా ఉండాలని శ్రీనివాస్ కు కేటీఆర్ సూచించారు.

- వార్త మిర్రర్ శంషాబాద్



## చైత్య భూమిని సందర్శించిన స్వేరోస్ నాయకులు కుమార్ షాను

### అంబేద్కర్ సన్నిదిలో జన్మదిన వేడుకలను జరుకున్న కుమార్ షానుశ్రీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 5 ... రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహేబ్ అంబేద్కర్ స్మారక స్థలం చైత్య భూమిని హైదరాబాద్ నగర స్వేరోస్ కార్యదర్శి కుమార్ షాను ఆద్వర్యంలో పలువురు సందర్శించారు. చైత్య భూమి ఇంచార్జ్, సమతా సైనిక్ దళ్ వికాష్ కాంబ్లేతో సమావేశం అయ్యారు. కుమార్ షాను తన జన్మదిన వేడుకలను పురష్కరించుకుని చైత్య భూమిలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వత్తులు వెలిగించి నివాళ్లు అర్పించారు. ఈ విధంగా గత కొన్ని సంవత్సరాల నుంచి తన జన్మదిన వేడుకల సందర్భంగా ముంబయి దాదర్లోని చైత్య భూమిని సందర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆనురిధ్. సందీప్ బాబా, మణి, సతీష్ తదితరులున్నారు.

# సహస్ర ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 05 : చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ జన్మదినం సందర్భంగా గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ఉచిత కంటి శిబిరాన్ని హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అని తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ సేవలు వినియోగించుకోవాలని వారు చేస్తున్నటువంటి వైద్య సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు ప్రజలు ఉపయోగించుకోవాలని వారికి ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఎంతోమంది వైద్యులు ఉన్నప్పటికీ సేవా దృక్పథంతో కొద్ది మందిలో ఒకరు డాక్టర్ చినుకుని శివప్రసాద్ అని తెలిపారు. సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాల క్రితం సామాజిక కార్యక్రమాలు పేదలకు సాయం అందించాలని ఉద్దేశంతోటి సహస్ర ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. గతంలోనూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి జనాలకు పేదలకు దగ్గరవుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిషన్ గ్రీన్ ఇండియాలో భాగంగా మొక్కలు నాటరు. ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా కంటి పరీక్షలను చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ మన్మధ కుమార్, కంటి నిపుణులు పి నాగరాణి శ్రీనివాస్,డాక్టర్ మహేష్, చింతల శ్రీకాంత్, బాతరాజు ఆగయ్య, చినుకని మల్లేష్, చినుకని యువరాజు,సత్యం, సంజీవ, వామనమూర్తి, సంజీవరెడ్డి, అశోక్, సైదులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు


### సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత) డిసెంబర్ 5 : భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల సమితి కార్యకర్తలు నంది హిల్స్ లో సిపిఐ పార్టీ సభ్యత్వం సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి చేతుల మీదగా తీసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా సరైన బాట అని నమ్మి ప్రజలు భారత కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజా సంఘాల నాయకులుగా పార్టీ కార్యకర్తలుగా పనిచేస్తూ నేడు సోషలిస్టు నిర్మాణమే కర్తవ్యం గా సమ సమాజ స్థాపన కోసం ఎర్రజెండా చేత భూమి నిస్వార్థంగా జనం కోసం పనిచేస్తున్నటువంటి కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అని వారు పార్టీకి పట్టుకొమ్మలని పేర్కొన్నారు.... భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అయ్యిందని కమ్యూనిస్టులు ప్రజల కోసం చిత్తశుద్ధితో నిస్వార్థంగా జీవితాలను త్యాగం చేసి పనిచేస్తున్నారని నిజమైన కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీకే సొంతమని అన్నారు... ఒక నూతన సమాజ నిర్మాణం కోసం పోరాడుతున్న పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని పార్టీ సభ్యత్వాన్ని పెంచుకోవడంతో పాటు అన్ని ప్రాంతాలకు విస్తరించాలని మరియు మండల నాయకత్వం శాఖలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి, జర్పుల శివనాయక్, జాజాల అంజయ్య, బండ యాదమ్మ యాదవ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సరాయే మీరాలం మస్జిద్ కమిటీ ఎన్నికలు నిర్వహించాలి

### వక్ఫ్ బోర్డు సిఇఓ కు ముసల్లియానే మస్జిద్ వినతి

మిర్యాలగూడ, డిసెంబర్ 5:- ( వార్త మిర్రర్) : రాష్ట్ర వక్ఫ్ బోర్డు పరిధిలోని మిర్యాలగూడ మస్జిదే సరాయి మీరాలం కమిటి ఎన్నికలు నిర్వహించాలని మిర్యాలగూడ ముసల్లియానే (నమాజ్ కు వచ్చే వారు) మస్జిదే సరాయి మీరాలం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లో వక్ఫ్ బోర్డు సీఈఓ అసదుల్లాఖాన్ కార్యాలయంలో కలిసి సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా మసీదు సభ్యులు ఏంఏ.నాహీద్, సమీఖాద్రి, జర్నలిస్ట్ ఖాజా హామిదొద్దీన్, జహంగీర్ ముజీబ్, మోయిజ్, ఖమర్ లు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని వక్ఫ్ బోర్డు పరిదిలోని పురాతన మస్జిదే సరాయి మీరాలం (పెద్దమస్జిద్) కమిటీ కార్యవర్గం గడువు నవంబర్ 16న ముగిసిందన్నారు. గత 30 సంవత్సరాల నుంచి మస్జిద్ కమిటి ఎన్నికలు జరగలేదని, ఒకే వ్యక్తి అతనికి సంబంధించిన మద్దతుదారుల నిర్వహణలో చాలా లోపాలున్నాయన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఆస్తులున్నప్పటికీ వాటికి గుర్తింపు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక చొరవ రవ తీసుకొని ప్రజాసామబద్ధంగా మస్జిద్ కమిటీ ఎన్నికలు నిర్వహించే విదంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే కొత్త కమిటిని నియమించాలని సీఈఓ కు వివరించామని వారు తెలిపారు.





## మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ డిసెంబర్ 5 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం మాదారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ అకస్మాత్తుగా దయాల బీరయ్య మరణించడం జరిగింది. ఈ విషయాలను తెలుసుకున్న వెంటనే ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తక్షణమే స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరుకుంటూ తక్షణ ఆర్థిక సహాయంగా రూ"5000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దశరథ్ నాయక్‌కు ఘన సన్మానం

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి

### దశరథ్ నాయక్‌కు సన్మాన మహోత్సవం




కడ్తాల్ డిసెంబర్ 5 వార్త మిర్రర్ ప్రతినిధి:-లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన జర్పుల దశరథ్ నాయక్ కు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు గిరిజన సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశరథ్ నాయక్ జాతి కోసం చేస్తున్న నిరంతర పోరాటానికి సరైన ఫలితం లభించిందని తెలిపారు. దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన జాతి మరింత అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గిరిజన నాయకులు పూలమాల శాలువాతో సన్మానించి మిఠాయిలు పంచుకొని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్ శంకర్ నాయక్ సులోచన సాయిలు మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య నాయకులు బాలకృష్ణ శంకర్ నరసింహ పాండు కృష్ణయ్య గణేష్ రాజు బీమన్ శ్రీను సాయి ఇలాగౌడ్ రమేష్ లక్ష్మయ్య గోపాల్ జైపాల్ జంగయ్య యాదయ్య చందు శ్రీకాంత్ అంజి జగన్ కుమార్ రాజు బన్సీ వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓయూలో ఘనంగా మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు నిర్వహించిన వలిగొండ నరసింహ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 5... ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ ,తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ ఫౌండర్ ప్రెసిడెంట్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఉప ముఖ్య మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూనే నాటి సీమాంధ్ర నాయకులు పై పోరాటం చేస్తూనే తెలంగాణ ఇవ్వాల్సిన ఆవశ్యకత గురించి నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ గారి ని , ప్రధాని మన్మోహన్ సింగ్ నీ ఒప్పించడంలో కీలకపాత్ర వహించారన్నారు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ రూపశిల్పిగా , కెసిఆర్ పాలనపై పోరాటం చేసి కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పాటు లో కీలక భూమిక పోషించారన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరోగ్యశాఖని అన్ని వర్గాలకు అందేల ఆరోగ్యశ్రీ పరిమితి పరిధి పెంపుదల, ఆరోగ్య శాఖ లో ఉద్యోగ నియామకాలు, మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు ఆరోగ్యశాఖలో చేపట్టారని అన్నారు. దామోదర రాజనర్సింహ ఓయూ పూర్వ విద్యార్థి కావడం గర్వంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వేదాంథ్ మౌర్య, మామిడాల రవికుమార్, పల్లె అర్జున్, శంకర్ యాదవ్, అభిలాష్, అనిల్, రిత్విక్ ,నకేరేకంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సుస్థిర వ్యవసాయం చేయాలి: ఏడీఏ నాగమణి



మిర్యాలగూడ డిసెంబర్ 5:-( వార్త మిర్రర్) : ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం పురస్కరించుకొని మిర్యాలగూడ మండలంలోని ఐదు రైతు వేదికలలో రైతులతో కలిసి ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా ఆలగడప రైతు వేదికలో మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఏడీఏ బి.దేవ్ సింగ్, మిర్యాలగూడ రైతువేదికలో భూసార పరీక్ష కేంద్రం ఎడిఎ పొరెడ్డి నాగమణి లు పాల్గొన్నారు అందులో భాగంగా ఏడిఏ నాగమణి మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన, సుస్థిరమైన, సారవంతమైన నేలలను అందించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వాటిని సంరక్షించుకోవడంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. అందులో భాగంగా నేలలోని సేంద్రియ కర్బన పదార్థాలను విచ్చినం కాకుండా రైతులు సుస్థిర వ్యవసాయం చేయాలని సేంద్రియ ఎరువులను వాడాలని వేసవి దుక్కులు నేల వాలుకు అడ్డంగా చేసుకోవాలని పచ్చిరొట్ట ఎరువులను క్రమం తప్పకుండా వేసుకోవాలని సూచించారు. ఒక అంగుళం నేల ఏర్పడడానికి దశాబ్ది కాలం సమయం పడుతుందని నెలలో రసాయన ఎరువులు తగ్గించి కాపాడుకోవాలని తెలిపారు. మట్టినమూనాలు సేకరించి భూసార పరీక్షా కేంద్రంలో పరీక్షించి సలహా మేరకు మాత్రమే ఎరువులు వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సైదానాయక్, ఎస్టిఎల్ ఎఓ అర్చన, ఏఈఓలు రమేష్, షఫీ, అఫ్రీన్, గోపి, రమ్య, కాంగ్రెస్ కిసాన్ సెల్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, రైతులు జొన్నలగడ్డ మోహన్రెడ్డి, బి.రాఘవరెడ్డి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు

# బాలికలు లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కలిగి ఉండాలి: సిడిపిఓ మమత






మిర్యాలగూడ డిసెంబర్ 5:- (వార్త మిర్రర్ ప్రతినిధి) బాలలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రేఖల మమత కోరారు. ప్రాజెక్టు పరిధిలోని దుబ్బతండా మహాత్మజ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ పాఠశాలలో సీడీపీఓ మమత ఆధ్వర్యంలో గురువారం ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా, బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మమత మాట్లాడుతూ బాలల హక్కుల గురించి, బాల్య వివాహాలు, బాలికలకు సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ గురించి, బాలికలు మన చుట్టుపక్కల జరుగుతున్న విషయాల పైన అవగాహన కలిగి ఉండాలని, బాలికలతో ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు దైర్యంగా వ్యక్తపరచాలని వివరించారు. చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, వ్యక్తిగత పరిశుభ్రత, బాలికలకు అవసరమైన సమతుల ఆహారం, పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా జిల్లా మహిళా సాధికారత బాధ్యులు శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు మంచిగా చదువుకొని, సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమం గురించి, పోక్సో చట్టం గురించి, బాలికల వివాహ వయసు గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్స్ గురించి వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటిస్తూ, ఏమైనా బాలికలకు సమస్యలు ఉంటే వారికి తెలియజేయాలని ,చక్కగా చదువుకోవాలని వివరించారు. అనంతరం బాలికలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి వ్యాస రచన పోటీ నిర్వహించి మొదటి, రెండవ, మూడవ బహుమతులను సీడీపీఓ మమత అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి టీచర్ నస్రీన్ ,అజీత,సూపర్వైజర్ లు వాణి, రాధిక, సుశీల, హేమదేవి, పద్మ, నజీమా బేగం,బీసీ కవిత, అంగన్వాడీ టీచర్లు సక్కు పాల్గొన్నారు.

# లాలాపేట్‌లో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 5.... సంవత్సర కాలంలోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని సికింద్రాబాద్ కాంటెస్టడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే ప్రజా విజయోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆదం సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవ వేడుకలను గురువారం లాలాపేట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆదం సంతోష్ కుమార్ పాల్గొని వందలాది మంది మహిళలకు చీరెలను పంపిణీ చేశారు. సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని కొనియాడారు. ఈ సందర్భంగా వివిద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్నాథ్ గౌడ్, తార్నాక డివిజన్ అధ్యక్షులు ప్రహ్మజీ, సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్, పార్టీ నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతల్ కిట్టు, చింతల్ నరేష్ నాయకులు జెలెందర్, వాజీద్, రవి, బబ్బులు, చక్రం, సందీప్, శేఖర్, విశాల్, సునిత, లక్ష్మి, అనిల్, షకిల్, పద్మావతి, కళాంక్, హనుమంతు, ప్రసాద్, బాబా, అశోక్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కమిటీలో నల్లగొండ పట్టణం నుండి ముగ్గురికి చోటు



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి. : డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో జరిగిన సిపిఎం జిల్లా 21 వ మహాసభలలో లినల్గొండ పట్టణం నుండి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులుగా ఎండి సలీం, దండెంపల్లి సత్తయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక కర్షక పేద ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నది సిపిఎం మాత్రమేనని అన్నారు. మహాసభలో జరిపిన తీర్మానాలకు అనుగుణంగా నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై పోరాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించుకోవడానికి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం పోరాడుతామని తెలిపారు. తక్షణమే లాటరీ ద్వారా ఎంపిక చేసిన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని, ఇందిరమ్మ కమిటీలను అఖిలపక్ష కమిటీలుగా మార్చి గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను ఎంపిక చేయాలని, అర్హులైన పేదలందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఆరు గ్యారెంటీలు అరవై మోసాలు ఇదే కాంగ్రెస్ నైజం

**100 రోజుల్లో హామీల అమలు ఎటుపాయె..?**

**వృద్దులకు 4 వేల పెన్షన్, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు తులం బంగారం ఏమాయే**

**కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పై డిప్యూటీ తహసిల్దార్ కు బీజేపీ నేతల ఫిర్యాదు**





శంకర్‌పల్లి: డిసెంబర్ 05: (వార్త మిర్రర్): ఆరు గ్యారెంటీలు 60 మోసాలతో ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తుందని బీజేపీ నేతలు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని గురువారం పట్టణ చౌరస్తా నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శంకర్‌పల్లి డిప్యూటీ తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలసి బిజెపి నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎడాది గడుస్తున్నా ఇప్పటి వరకు హామీలను అమలు చేయడం లేదన్నారు. ఆరు గ్యారెంటీలు అరవై మోసాలు ఇదే కాంగ్రెస్ నైజం అన్నారు. 100 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి తిరుతాం అని చెప్పిన మాటలు ఎటుపాయె అని ప్రశ్నించారు. వృద్ధులకు 4 వేల పెన్షన్, ఆడబిడ్డల పెళ్ళిళ్లకు తులం బంగారం ఏమాయే అన్నారు. 6 గ్యారంటీలు కాస్త 60 మోసాలుగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం చేశారని ఏడాది పాలనలో ఏమి సాధించారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హామీలను అమలు చేసేవరకు ప్రజల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మోకిల మాజీ సొసైటీ డైరెక్టర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బండమీది వెంకటేష్, మున్సిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్నా, ఎస్టి మోర్చా ప్రెసిడెంట్ కిషన్ నాయక్, మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు డా. వైభవ్ రెడ్డి, భయానంద్, బాబు నాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 5 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఏలేటి జలంధర్ రెడ్డి 526 ఓట్లతో ఎన్నికయ్యారు. సెప్టెంబర్ లో జరిగిన ఎన్నికలు ఫలితాలు బుధవారం రోజున సాయంత్రం విడుదల కాగా రాయికల్ మండల్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా అబ్దుల్ మసూద్, జక్కుల సాగర్, గుమ్మడి సంతోష్, మండల్ జనరల్ సెక్రటరీ మహేష్, సుధాకర్, ప్రవలిక జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాకేష్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ షాకీర్, బొడ్డు గంగాధర్, అసెంబ్లీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా భాపుర రాజీవ్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ బోధసు జలపతి, ఎన్నికయారు.




## పాఠశాలకు టి షర్ట్ లు ప్రదానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి 5 : ఉప్పుమడుగు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆల్లిపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త పొలస శ్రీధర్ గారు 60 టి షర్ట్ ఉచితంగా అందించడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.



## కొనసాగుతున్న ఉపాధిహమి పథకం..సామాజిక తనిఖీ


వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 5 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 01 ఏప్రిల్ 2023 నుండి 31మార్చి 2024 వరకు మండలంలోని 32 గ్రామపంచాయతీలలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం కిష్టంపేట గ్రామంలోని తిరుమల శంకర్ అనే రైతుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ తోట తనిఖీ బృందం సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే కిష్టంపేట గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనుల వివరాలను అడిగి తెలుసుకుంటూ పని జరిగిన ప్రదేశాలను సందర్శించి గతంలో పనులు జరుగుతున్న సమయంలో తీసిన కొలతలకు ప్రస్తుతం ఉన్న కొలతల తేడాలను చూస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ విజయకుమార్, సామాజిక తనిఖీ డిఆర్పీ సాయికృష్ణ, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధి హామీ మేట్ కందుల రమేష్, సహాయకులు జయంత్, రైతులు తిరుమల శంకర్, శీలం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గంగా యమునా మరియు పౌరాణిక సరస్వతి సంగమం

### 3 పుణ్య నదులు కలిసే త్రివేణి సంగమం- బండారు సుధాకర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : హయత్ నగర్ రియల్ ఎస్టేట్ సంస్థల అధిపతులు. త్రివేణి సంగమం సందర్శించారు ఇక్కడ స్నానం చేయడం వల్ల పాపాలు తొలగిపోయి పూర్వజన్మ నుండి విముక్తి లభిస్తుందని అన్నారు ఈ త్రివేణి సంగమం పర్యటనలో పాల్గొన్న బండారు సుధాకర్ రెడ్డి, సంకిపల్లి నరసింహారెడ్డి, బొప్పిడి అరుణాకర్ రెడ్డి, మునగాల శేఖర్ రెడ్డి, బసిరెడ్డి మల్లారెడ్డి, పొన్నాల రాజు రెడ్డి, పిశాటి వెంకటరెడ్డి, అమ్మిరెడ్డి భూపాల్ రెడ్డి, నల్లనికి కిరణ్, తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగ యమునాల విలీనమైన విభిన్న ఛాయలు మరియు బహుళ రంగుల సూర్యోదయాన్ని చూసి ఆశ్చర్యపోతారని గొప్ప పకృతి దృశ్యాల త్రివేణి సంగమంలో చూడచ్చని తెలిపారు, ఈ పవిత్ర ప్రదేశంలో పవిత్ర స్నానాలు చేస్తారు, బ్రహ్మోత్సవాల సమయంలో ఈ యొక్క శక్తివంతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా ఉంటుందని తెలిపారు



## హనుమపురం లక్కీ ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ మిత్ర బృందం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్) : హనుమపురం గ్రామంలో లక్కీ ఫంక్షన్ హాల్ అనాజీపురం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోల్లేపల్లి గోపాల్ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా,.ర్యాకల శ్రీనివాస్ మిత్ర బృందం వివాహ వేడుకల్లో. అనాజీపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్క అశోక్ యాదవ్, నాయకులు, మాజీ ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్ కుమార్, బొల్లెపల్లి అరవింద్,నీటి సంఘం చైర్మన్ గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ పాల సంఘం చైర్మన్ ఎదునూరి చంద్రయ్య, మాజీ సర్పంచ్ కుమార్,బోల్లేపల్లి మాణిక్యం, సురుపంగా ఐలయ్య ,బొల్లెపల్లి అశోక్,మకోల్ శివ,నవీన్ ప్రఫుల్,కొండల్ తదితరులు పాల్గొన్నారు